రంపచోడవరం, సెప్టెంబర్ 26: ఏజెన్సీలోని గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రైతు భరోసా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో 11 మండలాలకు సంబంధించిన వివిధ శాఖాధికారులతో రంపచోడవరం ప్రాజెక్టు అధికారి నిశాంత్ కుమార్, చింతూరు యించార్జి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డి. శ్రీనివాసరావు వీడియో కాన్ఫిరెన్సు నిర్వహించారు. రైతు భరోసా పథకంలో గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అగ్రికల్చర్ కార్యాలయాల్లో ఎంతమంది అధికారులున్నదీ , ఎంత మంది డేటా ఆపరేటర్లు ఉన్నదీ అగ్రికల్చర్ జె.డి.ని ప్రాజెక్టు అధికారి ఆరా తీశారు. ఉపాధి హామీ పథకం మంజూరైన పనులు సకాలంలో పూర్తి చేసి ప్రతీ పోస్టాఫీసులో కూలి పనుల డబ్బులు సకాలంలో అందించి పోస్టాఫీసులో ఎంత డబ్బున్నదీ, యింకా ఎంత డబ్బు కావాలనే అంశంపై ఉపాధి పథకం ఏ.పి.డి.లను అడిగి తెలుసుకున్నారు. పోస్టాఫీసు ద్వారా ఉపాధి పనుల డబ్బులు సకాలంలో యిచ్చేందుకు సబ్ పోస్టాఫీస్ అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని ఎ.పి.డి. లను పి.ఒ. ఆదేశించారు. ప్రతీ గ్రామంలో యమ్.పి.డి.ఒ.లు పర్యటించి ఉపాధి పని కూలీకలకు అవగాహన కల్పించాలని అన్నారు. మంజూరయిన పనులను సకాలములో పూర్తి చేయాలని అన్నారు. ప్రతీ 25 నుండి 30 మంది వరకు ఒక సూపర్వైజర్‌ను వుంటారన్నారు. ప్రతీ గ్రామంలో మంచినీటి పంపులు మరామ్మత్తులు చేయించాలన్నా, గ్రామ వాలంటీర్ల సహాయంతో ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో పనులు చేయించాలన్నారు. అత్యవసర సమయంలో గ్రామ వాలంటీర్లు ఎంతగానో ఉపయోగపడతారని అన్నారు. దేవీపట్నం మండలంలో వాలంటీర్లు ద్వారా వరదలకు సంబంధించిన పనులు చేయించమన్నారు. పక్కా సమాచారము కావాలంటే గ్రామ వాలంటీర్లు ద్వారా తెలుసుకోవచ్చున్నారు. గతంలో ఏవైనా సమస్యలుంటే వి.ఏ.ఒ., వి.ఆర్.ఒ .ల ద్వారా సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. ప్రతీ మండలములో 30 మంది వాలంటీర్లను ఒక సెక్టారుగా విడదీయడం జరుగుతుందున్నారు. ప్రతీ వాలంటీర్ జిల్లా కలెక్టరు వారి ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఏదైనా గ్రామములో జ్వరాల భారిన పడిన వారుంటే గ్రామ వాలంటీర్లు ద్వారా తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియపరచి వైద్యం చేయించుటకు అవకాశం వుంటుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు సత్వరమ్ అమలు చేసేందుకు ఈ వాలంటీర్లు ఉపయోగపడతారన్నారు. ఏజెన్సీలో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇండ్లను సకాలములో పూర్తి

చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే వాలంటీర్లు మండల కమిటీకి తెలియజేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పథకాలు అమలు చేయాలని , అదే విధంగా పనులు ఏ విధంగా అమలు చేయచున్నదీ వీడియో కాన్ఫిరెన్సులో అడిగి తెలుసుకున్నారు. శిశు మరణాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకొని ఎక్కడైనా కొన్ని సమస్యలుంటే వెంటనే ఆ గ్రామములోని వాలంటీర్లు తెలుసుకోవాలన్నారు. ఈ వాలంటీర్లకు ఒక వాలంటీర్ తో పాటు మండల కమిటీలుకు ఒక వర్కు షాపు కూడా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సచివాలయాలను రంగులు వేయించి అక్కడ గ్రామ సచివాలయం అని వ్రాయించాలని అన్నారు. ఫర్నీచరు ఉన్నదీ , లేనిదీ కూడా అడిగి తెలుసుకున్నారు. యమ్.ఆర్.ఒ.లు, ఎమ్.పి.డి.ఒ.లు అభివృద్ధికి నాంది పలకాలన్నారు. పోషక అభియాన్ ఏవిధంగా జరుగుచున్నదీ ఐసిడిఎస్ పి.డి.ని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఏ ఆహార పదార్థాలు పెట్టుచున్నదీ రక్తహీనత లేకుండా గర్భిణీ స్త్రీలను సూచన, సలహాలు కూడా యివ్వాలన్నారు. రంపచోడవరం ఆర్.డి.ఒ. బి. , యించార్జి చింతూరు పి.ఒ. డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భూములు సర్వే చేసేటపుడు వి.ఆర్.ఒ., యమ్.ఆర్.ఒ.లు కూడా చేయాలన్నారు. అగ్రికల్చర్ యాక్టు 2019 రావడం జరిగిందన్నారు. రైతు భరోసాలో ఎల్.టి.ఆర్.పి. కేసులు, ల్యాండ్ ఎక్విజేషన్ భూములకు ప్రపోజల్ చేయకూడదన్నారు. పట్టాదారు చనిపోయిన ఎడల వారి కుటుంబములోని ఒకరికి రైతు భరోసా పథకంలో పెట్టవచ్చుని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ జనరల్ పి. నాయుడు, హౌసింగ్ ఇఇ రవిశంకర్, ఉపాధి పథకం ఏ.పి.డి.లు సాయిబాబు , కోటేశ్వరరావు, పి.హెచ్.ఒ. వై. సత్యనారాయణ, ఏడిఏలు శ్యామల రత్న కుమార్‌లు , ఏఒ లక్ష్మణ్ , తహశీల్దార్లు లక్ష్మి కళ్యాణి , ఆలీ తదితరులు పాల్గొన్నారు.